
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం 05, మే 2024






# రఘురాం రెడ్డి గెలుపు దేశ రాజకీయాలకు దిక్సూచి కావాలి

- -ఉమ్మడి ఖమ్మం చైతన్యవంతమైన జిల్లా
- -మూడు లక్షల మెజార్టీతో రఘురాం రెడ్డి గెలవాలి
- -ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది
- -రాహుల్ గాంధీ ప్రధాని కావడం తథ్యం
- -బీజేపీ, బిఆర్ఎస్ తెలంగాణ ద్రోహులు
- -దేశ సంపదను పారిశ్రామికవేత్తలకు మోడీ దోచి పెడుతుండు
- -400 ల సీట్లిస్తే రాజ్యాంగాన్ని మారుస్తా అంటుంది బీజేపీ
- -కేసీఆర్ కు మతి భ్రమించింది
- -హరీశ్ రావు దూలం లేక్క పెరిగిండు దూడకున్న బుద్దిలేదు....
- -జన జాతర సభలో సిఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్



2 లో..




కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్): సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఖమ్మం పార్లమెంట్ స్థానములో నిలిపిన రామసహాయం రఘురాం రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.రామసహాయం రఘురాం రెడ్డి కి అండగా ఉన్న మంత్రులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రేణుక చౌదరికి ధన్యవాదాలు తెలిపారు.మీ అందరి ఉత్సాహం చూస్తుంటే రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి కావడం తథ్యం అనిపిస్తుందన్నారు.దేశంలో అత్యధిక మెజార్టీ తో గెలిచిన రావి నారాయణరెడ్డి చరిత్రను మళ్ళీ కనిపించాలన్నారు.గత మూడు ఎన్నికలను పరిశీలిస్తే ఈ జిల్లా ప్రజలను చూస్తే అర్థం అవుతుందని, బీఆర్ఎస్ కపట నాటకాలను ముందు నుండే పసిగట్టిన జిల్లా ప్రజలను చూసి ఎంతో నేర్చుకోవాలన్నారు.ఎవ్వరితో పెట్టుకున్న ఖమ్మం జిల్లా ప్రజలతో పెట్టుకోవద్దుని సీఎం అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో అన్ని జిల్లాలకు ముఖ్యమంత్రి అయినా ఖమ్మం జిల్లాకు మాత్రం ముఖ్యమంత్రి ని కాదు అక్కడ ఉన్న అందరూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే ముఖ్యమంత్రులు అని ఆరోజుల్లో రాజశేఖర్ రెడ్డి చెప్పే వారని గుర్తు చేశారు.

## మండుతున్న ఎండలు.. వందేళ్ల రికార్డు బ్రేక్..

### - ఆసియా మొత్తం భగభగలాడుతోంది..



2 లో..

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) దేశవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులతో ప్రజలు మృత్యువాత పడుతున్నారు. పలు ప్రాంతాల్లో భానుడు చంద్ర నిప్పులు కురిపిస్తూ రికార్డులు తిరగరాస్తున్నాడు. 1921 తర్వాత అంటే 103 ఏళ్ల తర్వాత ఏప్రిల్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటి నమోదయ్యాయి.

## ఫుట్ పాత్ జాడేది...?

- -విచ్చలవిడిగా ఫుట్ పాత్ ఆక్రమణ...
- -ఫుట్ పాత్ లేక పాదచారుల ఇక్కట్లు..
- -నిబంధనలకు విరుద్ధంగా ఫుట్ పాత్ పై షాపింగ్ హోర్డింగ్స్.
- -మున్సిపల్ అధికారుల ఆంక్షలు బేఖాతారు చేస్తున్న వ్యాపారస్తులు...



2 లో..

# దేశ రాజకీయాలకు దిక్సూచి కావాలి







నామా గెలిస్తే మంత్రి అవుతాడు సంకీర్ణంలో మంత్రి అవుతాడు అని చెప్పిన కేసీఆర్ మా ప్రభుత్వం వైపు కూడా చూడనివ్వం కాబట్టి బీజేపీ పంచనే ఉండాలి అని నిర్ణయం తీసుకున్నారు. చంద్రశేఖర్ రావు మాటలు నమ్మి మోసపోయే పరిస్థితిలో ఎవ్వరూ లేరుని అన్నారు.బోర్లా పడి బొక్కలు విరిగిన కెసిఆర్ ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి మొత్తనికే పక్కకు నెట్టాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలు సెమి ఫైనల్ అని, నేడు పార్లమెంట్ ఎన్నికలు ఫైనల్ అని గుజరాత్ జట్టుకు నరేంద్రమోదీ కెప్టెన్ అయితే తెలంగాణా టీం కు రాహుల్ గాంధీ కెప్టెన్ కాబట్టి ఫైనల్ గెలిచి కప్పు గెలవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అలా జరగాలి అంటే మూడు రంగుల జెండాను భుజాన మోసే కాంగ్రెస్ కార్యకర్తలే అని గుర్తుచేశారు.ఇప్పుడు మోడీని దించాలి అని అంటున్న కేసీఆర్ పదేళ్లు నిద్రపోయారా అని ప్రశ్నించారు.తెలంగాణా ను అనేక రూపాల్లో మోసం చేసిన బీజేపీ ని గద్దెదించి తీరాలన్నారు. తెలంగాణా రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇస్తే ఆ రోజు బిజేపి తల్లిని చంపి బిడ్డను బ్రతికించారు అని అన్న బిజెపి కి తెలంగాణ లో ఓట్లు అడిగే హక్కు లేదని గుర్తుచేశారు.అనేక ఫ్యాక్టరీ లు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లు రాష్ట్రం అడిగితే కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందన్నారు. రైతు భరోసా పథకం 7.5 లక్షల రైతులకు ఇచ్చాం, మిగతా నాలుగు లక్షల రైతులకు త్వరలోనే రైతు భరోసా ఇస్తామన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు అప్పులు చేసినా వాటి వడ్డీలు కట్టుకుంటు అందరికి పథకాల, జీతాలు ఇస్తున్నామని తెలిపారు. ఆగస్టు తొమ్మిది లోపు రైతుల రుణమాఫీ చేస్తాం అని సవాల్ చేస్తున్నాం, రుణమాఫీ చేస్తే ముక్కు నేలకు రాస్తావా కేసీఆర్ అని సీఎం సవాల్ విసిరారు.కొత్తగూడెం నుండి సవాల్ చేస్తున్నా భద్రాచలం రాముడి సాక్షిగా చెప్తున్న



పంద్రాగస్టు లోపు రైతులకు రెండు లక్షల ఋణమాఫీ చేసి తిరుతాం అని హామీ ఇస్తున్నా అని అన్నారు.తొమ్మిదో తారీఖు లోపు అందరికి ఆసరా పెన్షన్ లు అందిస్తామని, మనం పథకాలు ఏమైనా ఇవ్వలేక పోతామేమో అని కేసీఆర్ దింపుడు కళ్ళం ఆశతో ఉందన్నారు. అది నెరవేరదు అని తెలిపారు.బండి సంజయ్, కిషన్ రెడ్డిలను వేదిక మీద నుండి అడుగుతున్న మీ నాయకులు దుష్యంత్ కుమార్ గౌతమ్ రాజ్యాంగాన్ని మారుస్తాం అని ఇంటర్వ్యూలో చెప్తున్నారు. ఇప్పుడు ఎవరిని చెప్పుతో కొట్టాలో చెప్పండి అని ప్రశ్నించారు.ఎస్సి, ఎస్టీ, బీసీ ల రిజర్వేషన్లు రద్దు చేయాలని, రాజ్యంగాన్ని రద్దు చేయాలని బీజేపీ చూస్తుందన్నారు.రాజ్యంగాన్ని రక్షించాలన్న, రిజర్వేషన్లు కాపాడలన్న కాంగ్రెస్ కు ఓటు వేయాలని కోరారు.మోడీ ఏం ఇచ్చిండు, బిజెపి ఏం తెచ్చింది గాడిద గుడ్డు అంటూ కార్యకర్తలతో అనిపిస్తూ ఉత్సాహం నింపారు రేవంత్ రెడ్డి.రఘురామ్ రెడ్డిని మూడు లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, జారే ఆది నారాయణ, పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాఘమయి, తెల్లం వెంకట్రావు, ప్రజా ప్రతినిధులు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మండుతున్న ఎండలు.. వందేళ్ల రికార్డు బ్రేక్..

ఈ మధ్యకాలంలో ఎన్నడూ ఏప్రిల్ నెలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాలేదు. ఈ ఏడాది మాత్రం ఏప్రిల్ తొలి వారం నుంచే ఉగ్రరూపం ప్రదర్శిస్తున్న సూరీడు..రోజురోజుకు మరింతగా మండిపోతున్నాడు. ఫలితంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత సర్వసాధారంగా మారిపోయింది. అంతేకాదు, వచ్చే ఐదు రోజుల్లో దేశంలోని పలు ప్రాంతాల్లో వాతావరణం మరింత వేడెక్కుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. తూర్పు, దక్షిణ భారతదేశంలో అధిక తీవ్రతతో వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. మే నెలలోనూ భానుడి ప్రతాపం కొనసాగుతుందని తెలిపింది.అధిక ఉష్ణోగ్రతల వల్ల పంట నష్టం, వ్యాధులు వ్యాప్తి చెందడం,భూగర్భ జలాలు క్షీణించడం జరుగుతుంది. గ్లోబల్ వార్మింగ్ అనేది మన పిల్లల తరానికి మనం అందించబోతున్న గొప్ప ప్రతిఫలం. ?ఆసియా మొత్తం భగభగలాడుతోంది.

# ఫుట్ పాత్ జాడేది...?



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ప్రతిరోజు వివిధ పనులను నిమిత్తం ప్రజలు బయటకు వస్తుంటారు. వీరిలో ఎక్కువమంది ట్రాఫిక్ ని దృష్టిలో ఉంచుకొని చాలామంది నడకదారి వెతుకుతుంటారు. కానీ వారికి చుక్కెదురే అవుతుంది. పెరుగుతున్న అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రోడ్డు విస్తరణ పనులతో పాటు రోడ్డుకి అనుసంధాంగా కాలినడక మార్గాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగుతుంది. కానీ ప్రస్తుతం కాలినడక కోసం ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ జాడ కొత్తగూడెం లో ఎక్కడ కనిపించడం లేదు....? అవును నిజమే సూపర్ బజార్ మొదలుకొని ప్రభుత్వ వైద్యశాల వరకు ఎన్నో లక్షలు వెచ్చించి మున్సిపల్ అధికారులు ఫుట్ పాత్ ని నిర్మించడం జరిగింది. కానీ ప్రస్తుతం దాని ఆనవాళ్లు కూడా కనిపించకుండా పోయాయి. అడిగేవారు లేక ఈ విషయాన్ని కాలగమనంలో అధికారులు కలిపేశారు.అదేవిధంగా ఎంజీ రోడ్డు లోగల బహుళ అంతస్తులు, ఆసుపత్రిలు, మెడికల్ షాపులు, వస్త్ర దుకాణాలు మొదలగు వ్యాపార వర్గాలవారు ఫుట్ పాత్ ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడం కూడా జరిగిందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. పాదచారుల కోసం ఏర్పాటుచేసిన ఫుట్ పాతులపై వీధి వ్యాపారుల దుకాణాలు దర్శనమిస్తున్నాయి. ఎటువైపు నుంచి నడక మార్గం లేకపోయేసరికి పాదచారులు రోడ్డు మార్గాన్ని ఎంచుకుంటున్నారు. తద్వారా రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదంటు పలువురు బాధను వ్యక్తం చేస్తున్నారు.వ్యాపార వర్గాల చేతిలో ఫుట్ పాత్ కబ్జాలకు గురవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మొబైల్ షాప్, నూడిల్స్ పాయింట్లు, హెూటల్లు, చిరు వ్యాపారులు, పండ్ల వ్యాపారులు, విచ్చలవిడిగా ఫుట్పాతులపై వ్యాపారం చేసుకుంటూ ఫుట్ పాత్ పై హెూర్డిగ్స్ పెడుతూ పూర్తిగా ఆక్రమణ చేస్తూ మున్సిపల్ అధికారుల ఆంక్షలు బేకాతర చేస్తున్నారు. గతంలో పలుమార్లు అధికారులు వీరికి నోటీసులు జారీ చేసిన వీరి పందా మారడం లేదంటున్నారు.వీటిని అరికట్టాలంటే మహానగరాల్లో నిర్వహిస్తున్నటువంటి రైట్ టు వాగ్ పేరుతో ఆక్రమణలు తొలగించే విధంగా కొత్తగూడెం ప్రాంతాల్లో కూడా అలాంటి వ్యవస్థను తీసుకురావాలి. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యాపారులకు గుణపాఠం చెప్పాలంటున్నారు పలువురు కోరుతున్నారు.





# ఉపరితల గనులలో పనివేళలు మార్చాలని ఏఐటీయూసీ ధర్నా





ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఉపరితల గనులలో పని వేళలు మార్చాలని వివిధ గనులలో ఎఐటియుసి ధర్నా నిర్వహించి వినతిపత్రాలు అందజేశారు.ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో శనివారం ఉపరితల గనులలో పనివేళల్లు మార్చాలని కార్మికులు జెకెఓసి, సిహ్ చ్ పి, ఏరియా వర్క్ షాప్, కేఓసి, సేక్యూరిటి డిపార్ట్మెంట్ లవద్ద కార్యాలయాల ఆవరణలో ధర్నా నిర్వహించి సంబంధిత కంపెనీ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం బ్రాంచ్ ఉపాద్యక్షులు దాసరి రాజారామ్,బ్రాంచ్ సహయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు లు జెకెఓసి లో ధర్నాలో పాల్గొని మాట్లాడారు. ముందు ఎన్నడూ లేని విధంగా కోల్బెల్ట్ ఏరియాలో ఎండలు తీవ్రంగా మండిపోతున్నాయని, దీని కారణంగా ఓపెన్ కాస్ట్ గనులు, సి ఎస్ పి ,సి



హెచ్ పి లలో పనిచేస్తున్న కార్మికులు ఎండవేడికి అస్వస్థత కి గురవుతున్నారని తెలిపారు.గతంలో ఏప్రిల్ నెల సమీపించగానే యాజమాన్యం ఎండలను దృష్టిలో ఉంచుకుని కార్మికులు అనారోగ్యానికి గురి కాకుండా డ్యూటీ టైమింగ్స్ ని తగ్గించి మొదటి రెండవ షిఫ్టులలో కార్మికులు అస్వస్థతకు ప్రమాదానికి గురి కాకుండా పని వేళలు మారుస్తూ సర్కులర్ జారీ చేసి,ఎండలు తగ్గుముఖం పట్టేదాకా అమలు చేసేవారని, ప్రస్తుతం సింగరేణి యాజమాన్యం అలా చేయలేదని అన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకొని తగువిధంగా టైమింగ్స్ మార్చాలని కోరినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని, ఎవరికైనా ప్రాణాపాయం జరిగిన, అస్వస్థతకు గురై అనారోగ్యం పాలైన యాజమాన్యం బాధ్యత వహించవలసి ఉంటుందని వారు హెచ్చరించారు.యాజమాన్యం వెంటనే ఎండలు తగ్గుముఖం పట్టేదాకా డ్యూటీ టైమింగ్స్ మార్చి అమలు చేయాల్సిందిగా కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన, చేయడం జరిగిందని వారు అన్నారు. యాజమాన్యం వేంటనె పనివేళల్లు మార్చాలాని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శులు బొల్లేద్దుల శ్రీనివాస్, నూనె శ్రీనివాస్, మాషం భూషణమ్, షెక్ హూసేన్, దాట్ల వేంకటేశ్వర్లు,మంగపతి, రంజిత్ కుమార్,ఎస్ రవి, పాపారావు,అమ్మ ఆంజనేయులు, ప్రసాద్ రెడ్డి, ఓరెం శ్రీనివాస్,బట్టు రవి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేటలో జలగం వెంగళరావు 102వ జయంతి కార్యక్రమం



అశ్వారావుపేట, సూర్య, (మేజరన్యూస్)-ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు 102 వ జయంతిని మండల కేంద్రం అశ్వారావుపేటలో జలగం యువసేన భాద్యులు చిక్కం గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జలగం వెంగళరావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చిక్కం గోపాలకృష్ణ మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఉన్నంతకాలం ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా జలగం వారసులు పేద ప్రజలకు జలగం ట్రస్టు ద్వారా అనేక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ పేదల పక్షపాతిగా జలగం కుటుంబం మొత్తం పేరు సంపాదించుకుందని వారి సేవలను కొనియాడారు. నమ్మినవారికి అండగా ఉంటూ బడుగు బలహీన, గిరిజన వర్గాలకు వెన్నుదన్నుగా ఉంటున్న జలగం కుటుంబానికి ధన్యవాదాలు తెలిపారు. తరంతరం జలగం సేవలు నిరంతరం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జలగం అభిమానులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతంలోని గొత్తికోయల గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం

**- వధి సేవలు అందించిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కనకం తనూజా**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) - మారుమూల అటవీ ప్రాంతమైన గొత్తికోయల గ్రామంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ కనకం తనుజ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని బెండలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఉన్న ఎర్రబోడు గొత్తికోయల గ్రామంలో జిల్లా వైద్య అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ఉన్న వారందరికీ రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం జ్వర పీడితులను గుర్తించి వారికి కావాల్సిన మందులను పంపిణీ చేశారు. అలాగే పలు రకాల రుగ్మతులతో బాధపడుతున్న వారికి కూడా కావాల్సిన మందులను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉదయం 10 గంటల లోపు తమ రోజువారి, కూలి పనులు, వ్యవసాయ పనులను, ముగించుకొని సాయంత్రం ఐదు గంటల వరకు ఇంట్లోనే ఉండాలన్నారు.. చిన్నపిల్లల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు కాటన్ దుస్తులను వేయాలని సూచించారు. ఎండ దెబ్బ తగలకుండా చల్లటి పదార్థాలు, మంచి నీటిని ఎక్కువగా తాగాలన్నారు. గ్రామంలో ఎవరికైనా జ్వరం తగిలి అది తగ్గకపోతే వెంటనే బెండలపాడు సబ్ సెంటర్ లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఇమామ్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎం సుజాత, ఆశాలు రాజేశ్వరి, విజయ కుమారి, నాగమణి, పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు కాలువలో పడి వలస కూలి మృతి



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) - స్థానానికి వెళ్లిన వలస కూలి ప్రమాదవస్తు సీతారామ ప్రాజెక్ట్ కాలువలో పడి మృతి చెందిన ఘటన శనివారం మండల పరిధిలో జాతిగింది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పదిమంది కూలీలు శుక్రవారం సాయంత్రం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామ శివారులోని సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పనులు నిమిత్తం ఇక్కడికి వచ్చారు. అందులో నిలపరి సంతోష్ కుమార్ (38) అనే వ్యక్తి స్థానానికని కాలువలోకి దిగాడు లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి మృతి చెందాడు. అదే సమయంలో అటుగా వెళుతున్న గ్రామస్తులు గమనించి అతని కాపాడే ప్రయత్నం చేశారు. అప్పటికే అతను మృతి చెందాడు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# ఇంటివద్దనే ఓటింగ్ ప్రక్రియ షురూ



అశ్వారావుపేట సూర్య, (మేజరన్యూస్)-పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గంలో పలువురికి ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటు కల్పించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 85 సంవత్సరాలు దాటిన వయో వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను మూడు రోజుల పాటు ఇంటివద్ద ఓటు హక్కు వినియోగించుకునే ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా శనివారం అశ్వారావుపేటలో పలు బూత్ లెవల్ స్థాయిలో గుర్తించబడిన దివ్యాంగులు, వృద్ధులకు ఎన్నికల అధికారుల సమక్షంలో ఓటు వేసే ప్రక్రియ చేపట్టారు. ఈ క్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ గుర్తించబడిన వయో వృద్ధులు, దివ్యాంగులు తప్పకుండా ఇంటి వద్దనే ఉంటే ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.

# వైభవంగా శ్రీ బాలాజీ కళ్యాణం..

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్.)- మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం బాలాజీ కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పార్చన, అష్టోత్తరం, గోత్రనామార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో బాలాజీ వేంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని సంప్రదాయ రీతిలో , మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# రేవంత్ సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు







**– పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) – రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో చంద్రుగొండ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివెళ్లారు. సుమారు 2000 పైగా మంది కార్యకర్తలు పాల్గొనడంతో జాతీయ రహదారి జన సంద్రాన్ని తలపించింది. రెవెన్యూ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఇసుక వేస్తే రాలనంతగా జనం రావటంతో జాతీయ రహదారిపై ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి.. ఈ సందర్భంగా శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి కనివిని ఎరుగని రీతిలో అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని జోస్యం చెప్పారు. సీఎం సభకు ప్రతి గ్రామం నుంచి స్వచ్ఛందంగా ప్రజలు తరలిరావటమే దానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బానోత్ పార్వతి, మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, దారం గోవిందరెడ్డి, తుమ్మలపల్లి సురేష్, ఉప్పతల ఏడుకొండలు, సారేపల్లి శేఖర్, కోదూమూరి దయాకర్, కేశబోయిన నరసింహారావు, పొన్నెబోయిన బిక్షమయ్య, బి కోటేశ్వరరావు, గుగులోత్ బాబు, సంకా శంకర్, బుంగ శీను, ఫజల్ బక్స్, పద్దం వినోద్, బడుగు కృష్ణవేణి, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# మొదలైన పోలింగ్..

**- ఇంటి నుంచే ఓటేసిన వృద్ధులు, వికలాంగులు..**
**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).**



మండలంలో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ మొదలైంది. ఎన్నికల్లో వికలాంగులు, వృద్ధులు ఇంటి నుండి ఓటు హక్కును వినియోగించుకునేలా ఈసీ ఏర్పాట్లు చేసింది ఈ సందర్భంగా ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి శనివారం ఓటు వేసేలా ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులు,నడవలేని వికలాంగులు ఎన్నికల అధికారుల సమక్షంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇంచార్జ్ ఆఫీసర్ జి నరసింహారావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇంటి వద్ద ఓటు వేసేందుకు 21 మంది దరఖాస్తు చేసుకున్నారని, శనివారం 20 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. గైర్హాజరైన ఒక్కరు ఈనెల 8వ తేదీ లోపు వచ్చి బిఎల్ఓ లను సంప్రదిస్తే ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాటులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ ఆఫీసర్లు ఆంగోత్ వెంకటేశ్వరరావు, చల్లా భాస్కరరావు, ఎన్ రవి, రూట్ ఆఫీసర్ జే దుర్గారావు, మైక్రో అబ్జర్వర్ సూరజ్, కానిస్టేబుల్ షేక్ పాషా, ఫోటోగ్రాఫర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ యూనిఫామ్‌లు విద్యార్థులకు సకాలంలో అందజేయాలి





**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – కుట్టు పనిలో నైపుణ్యం కలిగిన స్వయం సహాయక బృందాలను గుర్తించి వారు విద్యార్థుల కొలతలు తీసుకొని ప్రభుత్వం నిర్దేశించిన ఆకృతుల్లో యూనిఫాం తయారు చేసి జూన్ మొదటి వారంలోగా పాఠశాలలకు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులు పంపిణీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో నిర్దేశించిన ప్రకారం యూనిఫాం ఆకృతులను ఉండాలని తెలిపారు. ఒకటో తరగతి నుంచి మూడో తరగతి చదువుతున్న బాలికలకు ఫ్రాక్‌తో కూడిన డ్రెస్, 4, 5వ తరగతి బాలికలకు స్కర్ట్, 6వ తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న బాలికలకు పంజాబీ డ్రెస్ ఆకర్షణీయంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఒకటి నుంచి ఏడో తరగతి చదువుతున్న బాలురకు షర్ట్, నిక్కర్, 8 నుచి 12వ తరగతి బాలురకు షర్ట్, ప్యాంటుతో పాటు బూడిద రంగు చెక్స్ కలిగిన క్లాత్ నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్ర చేనేత సహకార సంఘం ద్వారా యూనిఫాం క్లాత్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు .ఒక్కో జతకు కుట్టు కూలిగా రూ.50 చొప్పున రెండు జతలకు రూ.100 చెల్లించడానికి నిధులు కేటాయించామని తెలిపారు. ప్రతి మండలమునకు రెండు చొప్పున శాశ్వత కుట్టు మిషన్ కేంద్రాలను నెలకొల్పి 10 కుట్టు మిషన్లను పాటు చేసి నిరంతరం వాటిని నడిపించాలని మరియు ప్రతి పాఠశాలకు కుట్టు మిషన్ కేంద్రాలను సంధానం
చేసి ఏకరూప చూస్తున్న కుట్టించి సరైన సమయంలో పాఠశాలకు అందించాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంపీడీవోలు మరియు ఏపీఎంలు సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ విద్యాచందన, జడ్పీ సీఈఓ ప్రసూనరాణి, డీఈఓ వెంకటేశ్వరచారి, డిపిఓ చంద్రమౌళి, మైనార్టీ సంక్షేమ శాఖఅధికారి సంజీవరావు, ఈడి ఎస్‌సి కార్పొరేషన్ అనసూర్య, ఈడీ బీసీ కార్పొరేషన్ ఇందిరా, ఇంటర్మీడియట్ అధికారి సులోచనరాణి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు గురై శుక్రవారం మృతి చెందిన బోడా శివరాం

– ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 3వ తేదిన ములకలపల్లి మండలం ఒడ్డు రామవరం గ్రామంలో వరి కళ్ళం దగ్గర కాపలా ఉన్న శివరాంపై పిడుగు పడటంతో శివరం అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి గుగులోతు శ్రీను గాయాలపై చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ మృతిచెందిన బోద శివరాం కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మృతి చెందిన బోద శివరాం కుటుంబాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు శనివారం పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంఘటన ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిందని బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు, ఎన్నికలను నియమావళిని అనుసరించి భాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు.



# మండల శాఖ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలోకి చేరికలు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



పెనుబల్లి మండలానికి చెందిన పలువురు కాషాయ గూటికి చేరారు. భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ అద్యక్షులు బొర్రా నరసిం హారావు ఆద్వర్యంలో ఉప్పలచెలక గ్రామంనికి చెందిన చెక్కిలాల మంగేశ్వేరరావు,రామచంద్రాపురం గ్రామానికి చెందిన వంగాల సత్యనారాయణ రెడ్డి, లంకపల్లి గ్రామం నుండి కొనకాల వెంకట స్వామి గౌడ్ వారి అనుచర వర్గం ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. తాండ్ర వినోద్ రావు కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని అన్నారు. తాండ్ర వినోద్ రావు గెలుపుకి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంబూరి రామలింగేశ్వరరావు, నియోజక వర్గ కన్వీనర్ బస్కర్ని వీరం రాజు, నాయుడు రాఘవ రావు, జిల్లా అధికార ప్రతినిధి పదిగల మధుసుదన రావు, ప్రధాన కార్యదర్సులు ఓరుగంటి రాము, భవాని శంకర్, ఎస్సి మోర్చ పేర్ల మహేష్, ఎస్టి మోర్చ భానోత్ రమేష్, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయానికి విచ్చేసిన నామాకు నిరసన సెగ

**-టిఎన్ .టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసిరెడ్డి భాస్కరరావు**



ఖమ్మం, (సూర్య బ్యూరో): మే 4 ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరావు ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి ఆర్గనైజింగ్ సెక్రటరీ వాసిరెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరావును ఆహ్వానించి స్వాగతం పలకటం ఇది హేయమైన చర్యఅని దీనిని తీవ్రంగా ఖండిస్తూ కెసిఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం కొంతమంది గ్రూపు రాజకీయాలు చేసి ప్యాకేజీకి అమ్ముడు పోయారని అధ్యక్ష పదవికి రాజీనామా చేసి నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేయాలని ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీని బ్రతికించవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ తీరును వాసిరెడ్డి భాస్కరరావు తీవ్రంగా ఖండించారు.

## 57 డివిజన్‌లో తాండ్ర వినిలా ప్రచారం



ఖమ్మం, సూర్య ప్రతినిధి మే 4 : భారతీయ జనతా పార్టీ నుంచి ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ శని వారం 57 వ డివిజన్ లో బీ జె పీ ఓ బీ సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రుద్ర గాని మాధవ్ గౌడ్ ఆద్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని అభ్యర్థి సతీమణి తాండ్ర వినీలా నిర్వ హించారు. కేంద్ర ప్రభుత్వ పథ కాలను వివరిస్తూ, కమలం గుర్తుపై ఓ టు వేసి , తమా అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా నోత్ భద్రం , జ్యోతుల యుగంధర్ నాయుడు, కనుమర్ల పూడి ఉపేందర్ , పద్మ , విజయా రెడ్డి , జ్వాలా నరసింహారావు , వేల్పుల సుధా కర్ , వీరు గౌడ్ , సుబ్బారావు , పుల్లయ్య , మహేందర్ సింగ్ , విజయ్, సాయికుమార్ పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు ఈ.వి.ఎం ల కేటాయింపు

**– జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**





ఖమ్మం, (సూర్య బ్యూరో): లోకసభ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వారీగా పారదర్శకంగా ఈవిఎం యంత్రాల కేటాయింపు పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం లోకసభ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే తో కలిసి ఈవిఎం యంత్రాల రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ ల వారీగా మొదటి దశలో ఈవిఎం యంత్రాలను సంబంధిత జిల్లా ఎన్నికల అధికారులు మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని అన్నారు. రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించిన ఈవీఎం యంత్రాలను పోలింగ్ కేంద్రాల వారీగా పారదర్శకంగా ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ ఉపయోగించి కేటాయించడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియలో పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవీఎం యంత్రాలు, అదేవిధంగా అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించిన రిజర్వ్ ఈవీఎం యంత్రాల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 355 పోలింగ్ కేంద్రాలు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ లో 290, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ లో 268, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ లో 252, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లో 294, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ లో 253 పోలింగ్ కేంద్రాలు, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ లో 184 పోలింగ్ కేంద్రాలకు తలా 3 బ్యాలెట్ యూనిట్లు, 1 కంట్రోల్ యూనిట్, 1 వివిప్యాట్ లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండమైజేషన్ చేసి కేటాయించినట్లు తెలిపారు. రెండవ ర్యాండమైజేషన్ కు సంబంధించి హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు రిటర్నింగ్ అధికారి అందించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి కేటాయించిన ఈవిఎం యంత్రం మాత్రమే పోలింగ్ కు వినియోగించడం జరుగుతుందని, పోలింగ్ సమయంలో ఏజెంట్ సదరు వివరాలు సరి చూసుకోవచ్చుని, ఈవిఎం యంత్రం మరమ్మత్తు గురైతే సదరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రిజర్వులో ఉన్న ఈవిఎం యంత్రాలతో భర్తీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధి జివిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, స్వతంత్ర అభ్యర్థులు చిట్టిమల్లు, జోగ్రామ్, ఎం. రవిచందర్ చౌహాన్, పార్టీల, అభ్యర్థుల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారుల అదుపులో ఇద్దరు వేటగాళ్లను

**– వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద కేసు నమోదు.**

**-వేటగాళ్లు ఉపయోగించిన తుపాకీ , రెండు వాహనాలు సీజ్**






మధిర, సూర్య మేజర్ న్యూస్: ఖమ్మం జిల్లా మధిర రేంజ్‌లోని ఎర్రుపాలెం మండలం భీమవరం రిజర్వ్ ఫారెస్ట్ కంపార్ట్‌మెంట్ నంబర్ 64లోని అయ్యవారిగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి వేటగాళ్లు తుపాకీ, బుల్లెట్లతో వేటకు ప్రయత్నించిన ఇద్దరు వేటగాళ్లను అటవీశాఖ అధికారులు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అదుపులో తీసుకున్నట్లు డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ స్థానిక ఫారెస్ట్ ఆఫీసు నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పల నేతృత్వంలోని ఫారెస్ట్ అధికారుల బృందం విశ్వసనీయ సమాచారం మేర సురేష్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బెమ్మారం సంఘటనా స్థలానికి చేరుకుని వేట కోసం అడవి జంతువుల వేటలో ఉన్న వేటగాళ్లను గుర్తించారు.వేటగాళ్లు తమ గుర్తింపును ఏ1, ఏ గా వెల్లడించారు. శ్రీనివాస్ (52) వినగడప, అతని తండ్రికి తుపాకీ ఉండటంతో గతంలో వేటకు ఉపయోగించే తుపాకీ ప్రాక్టీస్ చేశాడు. ఏ2. పి కృష్ణారావు ( 53) కొత్తపల్లి, అతను A1, A3 స్నేహితుడు. పి.మారేశ్వరరావు, అతను ఆటో డ్రైవర్ కమ్ మీట్ సెల్లర్ మరియు ఏ4 పరారీలో ఉన్నాడు. ఏ 1 ఏ2, ఏ3 ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లాకు చెందినవారు, A3 తెలంగాణ మధిర మండలానికి చెందినవారుగా గుర్తించారు.వేటగాళ్ల వద్ద రెండు ద్విచక్ర వాహనాలును అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకొని వాహనాలను సైజ్ చేసినట్టు తెలియ జేశారు. వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద వారిని అరెస్టు చేసి మధిర క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు.సాహసంతో ఆపరేషన్ లో పాల్గొని విజయాన్ని సాధించిన విజయలక్ష్మి, సురేష్, బినాగేశ్వరరావు, యం.రమేష్ ఎల్ సురేష్, పి శ్రీనివాస్ బి రాజేందర్ రాంబాబు వారందరికీ రాష్ట్రస్థాయిలో అవార్డుల అందించవలసిందిగా సిఫారస్ చేయనున్నట్లు సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తెలియజేశారు.

# ఖమ్మం టిడిపి కార్యాలయానికి నామా



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

మే 4 ఖమ్మం నగరం త్వరలో జరగబోయే లోకసభ ఎన్నికల ఓట్ల అభ్యర్థన కోసం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చిన టిఆర్ఎస్ లోకసభ నామా నాగేశ్వరావు పార్టీ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఆయనకి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, ఉపాధ్యక్షులు తేల చెన్నయ్య, కొండ బాల కర్ణాకర్, ఖమ్మం నగర అధ్యక్షుడు వడ్డేం విజయ్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, రాష్ట్ర కార్యదర్శి నాగెండ్ల మురళి, తెలుగు యువత అధ్యక్షులు నల్లమల రంజిత్, మహిళా నాయకురాలు మందపల్లి రజిని, మేకల సత్యవతి, చుండూరి రాజరాజేశ్వరి, తాళ్లూరి అప్పారావు, గుండె పిన్ని నాగేశ్వరావు, సానబోయిన శ్రీనివాస్ గౌడ్, మందపల్లి కోటేశ్వరావు, తాడిశెట్టి స్వాతి ఖమ్మం నగరంలోని డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జలగం వెంగళరావు జయంతి వేడుకలు



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్** సర్దార్ జలగం వెంగళరావు జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చల్లగుళ్ళ నరసింహారావు, గాదె చెన్నారావు, శివా వేణు, ఉడతనే అప్పారావు, వినుకొండ కృష్ణ, మానుకోట ప్రసాద్, దొడ్డా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**చిన్నారులను ఆశీర్వదించిన మట్టా దయానంద్**

స్థానిక కళాభారతి భవనం లో యనమల అజయ్ కుమారులు అభినవ్, అక్షిత్ ల పంచల వేడుకల కార్యక్రమంలో పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి



**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు ఆరవ అదనపు జిల్లా జడ్జ్ ఎం శ్రీనివాస్. నాలుగు మండలాల పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ సమావేశంలో ఆరవ అదనపు జిల్లా జడ్జి ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ 8వ తేదీ జరుగు జాతీయ లోక్ అదాలత్ నందు సాధ్యమైనంత వరకు ఎక్కువ కేసులు లోక్ అదాలత్ నందు పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్ కే మీరా ఖాసిం సాహెబ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వి లావణ్య, భార్ అధ్యక్షులు టి ఆదియ (అడమ్స్), ఏసీపి రఘు, సీ ఐ కిరణ్, ఎస్సై వెంకటేష్, ఏన్కూరు ఎస్సై ప్రసాద్, పెనుబల్లి ఏఎస్ఐ సత్యనారాయణ, కోర్టు కానిస్టేబుల్, ఏపీపీ రాజారావు భాష, ప్రదీప్, ఏవో బోయినపల్లి రవి సీనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేస్తే విజయం మనదే... మదన లాల్



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...**

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ.నాగేశ్వరావు గెలుపుకోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తే విజయం తథ్యమని వైరా నియోజకవర్గ మాజీ ఎం ఎల్ ఏ మదన్ లాల్ జోస్యం చెప్పారు.ఆదివారం సాయంత్రం నిర్వహించే పార్లమెంట్ అభ్యర్థి నామ.నాగేశ్వరావు ప్రచారం మండలకేంద్రంలో రోడ్ షో విజయవంతం కోసం ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ఆర్ జే సి కృష్ణ మాట్లాడుతూ...వైరా నియోజకవరంలో గతంలో వచ్చిన ఓట్లను అధికమి%శీ%చే విధంగా కృషిచేయాలని కోరారు.ఎంతో సౌమ్యుడు,మంచి మనసున్న నాయకుడు,అందరివాడు రాష్ట్రములో గెలిచే మొదటి చీటు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ.నాగేశ్వరవని ఆయన గెలుపుకు ఆదివారం జరిగే రోడ్ షో ద్వారా నిరూపితం చేయాలని ఆర్ జే సి కోరారు.ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు పోట్ల.కవిత,జిల్లా నాయకులు పోట్ల.శ్రీను,దేరంగుల. భ్రమ్మం, బోడపోతుల. బాబు,దడిపిన్ని. రామారావు,పాముల. వెంకటేశ్వర్లు, చెల్లా.మోహన్ రావు,కుర్ర.కాంతి తదితరులు పాల్గొన్నారు.

# నంబూరు మధు సేవలు చిరస్మరణీయం



**వైరా.సూర్యమేజర్ న్యూస్:**

కీర్తిశేషులు వీడీజీ- టూ-నంబూరు మధుసూదన్ రావు భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ తన యొక్క సేవల ద్వారా తన యొక్క కార్యక్రమాల ద్వారా నిత్యం మన మధ్యనే ఉన్నట్లుగా అనిపిస్తున్నదని లయన్స్ క్లబ్ పలువురు నేతలు మధు సేవలను కొని ఆడినారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన జరిగిన నంబూరు మధు సంస్మరణ సభలో లయన్స్ క్లబ్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్ రావు పాల్గొని మాట్లాడుతూ నేను గవర్నర్ గా ఉన్నప్పుడు తనకు పలు విధాలుగా సహాయ సహకారాలు అందించారని ఎంతటి ఖర్చుకు అయినా తాను సహకరిస్తానని చెప్పేవారని ఆయన తెలిపినారు. జిల్లా గవర్నర్ సిహెచ్వి శివప్రసాద్ మాట్లాడుతూ నాకు ప్రతి విషయం లోను మంచి సూచనలు సలహాలు ఇచ్చే వారిని నా యొక్క ప్రతి కార్యక్రమాన్ని ఆయన ఫోన్ ద్వారానే మాట్లాడి విజయవంతం చేసేవారని తెలిపినారు. మల్టిపుల్ జిఎస్టి కోఆర్డినేటర్ గోలి అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ చేసే ప్రతి సేవా కార్యక్రమాన్ని నంబూరు మధు సేవా కార్యక్రమంగా భావించి చేయాలని పర్మినెంట్ ప్రాజెక్టుగా లయన్ భవన్ నిర్మించాలని అందుకు తామంతా సహకరిస్తామని ఆయన తెలిపినారు పీడీజీ. డాక్టర్ కాపా మురళీ కృష్ణ మాట్లాడుతూ క్లబ్ లో ప్రతి విషయాన్ని ఒక ప్రణాళిక ప్రకారం చేసేవారని మంచి మంచి కార్యక్రమాలు చేయడంలో ఆయన సఫలీకృతు లయ్యారని మాట్లాడినారు. కార్యక్రమంలో పాల్గొన్న డిస్టిక్ గవర్నర్ ఎలెక్ట్ ఏరాల ప్రభాకర్ రెడ్డి,వైస్ డిస్టిక్ గవర్నర్- టూ- ఎలెక్ట్ కె.వి ప్రసాద్, పీడీజీ.లు అమృతపల్లి కోటేశ్వరరావు, డాక్టర్ యారాల మోహన్ రెడ్డి, దారా కృష్ణారావు, మోత్కూరి మురళీధర్ రావు డాక్టర్ ఆర్ రాఘవరెడ్డి, డాక్టర్ ఎన్. బాలయ్య వెంపటి లక్ష్మీనారాయణ, దశరథ్ జేల్లా, డి సి ఎస్ సాతులూరు సత్యనారాయణ జిఎంటి కోఆర్డినేటర్ యు శ్యాం బాబు రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ అశోక్ రెడ్డి చలపతిరావు, చింత నిప్పు వెంకటయ్య వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ,పాయల నాగేశ్వరరావు, క్లబ్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, కార్యదర్శి అబ్బురి రమేష్, వై బుచ్చి రామారావ్, దారా శ్రీనివాసరావు, కొత్తూరు ప్రభాకర్ రావు, డాక్టర్ డి. పూర్ణచంద్రరావు, కర్నాటి లక్ష్మారెడ్డి ధారా విష్ణు మోహన్ రావు, గజ్జల కృష్ణమూర్తి, నూకల ప్రసాదు, వాసు, తాడికొండ రాము, కొల్ల రాంబాబు తదితరులు పాల్గొని నివాళులు అర్పించి ఆయన యొక్క సేవలను కొనియాడినారు.

# నంబూరు మధు స్మృత్యార్థం లాప్టాప్ వితరణ

**వైరాసూర్యరూరల్ న్యూస్:**



కీర్తిశేషులు వీడీజీ -టూ- నంబూరు మధుసూదన్ రావు స్మృత్యార్థం నంబూరు మధుసూదన్ రావు సంస్మరణ సభలో వారి ప్రియ మిత్రులు చింత నిప్పు వెంకటయ్య సహకారంతో వైరాకు చెందిన తోపుడు బండి సహాయంతో అరటి పళ్ళు అమ్ముకుని జీవిస్తున్న హరి రమేష్ కూతురు బీటెక్ చదువుతున్న హరి భవ్యశ్రీ కి లాప్టాప్ ను రాయితీపై పంపిణీ చేసినారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన జరిగిన నంబూరు మధు సంస్మరణ సభలో లయన్స్ క్లబ్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ తీగల మోహన్ రావు. జిల్లా గవర్నర్ సిహెచ్వి . శివ ప్రసాద్ మల్టిపుల్ జిఎస్టి కోఆర్డినేటర్ గోలి అమరేందర్ రెడ్డి, పీడీజీ డాక్టర్ కాప మురళీకృష్ణ డిస్టిక్ గవర్నర్ ఎలెక్ట్ ఏరాల ప్రభాకర్ రెడ్డి,వైస్ డిస్టిక్ గవర్నర్- టూ- ఎలెక్ట్ కె.వి ప్రసాద్, పీడీజీ. లు అమృతపల్లి కోటేశ్వరరావు, డాక్టర్ యారాల మోహన్ రెడ్డి, దారా కృష్ణారావు, మోత్కూరి మురళీధర్ రావు డాక్టర్ ఆర్ రాఘవరెడ్డి, డాక్టర్ ఎన్. బాలయ్య వెంపటి లక్ష్మీనారాయణ, దశరథ్ జేల్లా, డి సి ఎస్ సాతులూరు సత్యనారాయణ జిఎంటి కోఆర్డినేటర్ యు శ్యాం బాబు రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ అశోక్ రెడ్డి చలపతిరావు, చింత నిప్పు వెంకటయ్య వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ,పాయల నాగేశ్వరరావు, పితాని సత్యనారాయణ, క్లబ్ కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కార్యదర్శి అబ్బురి రమేష్, వై బుచ్చి రామారావ్, దారా శ్రీనివాసరావు, కొత్తూరు ప్రభాకర్ రావు, డాక్టర్ డి. పూర్ణచంద్రరావు, కర్నాటి లక్ష్మారెడ్డి ధారా విష్ణు మోహన్ రావు, గజ్జల కృష్ణమూర్తి, నూకల ప్రసాదు, వాసు, తాడికొండ రాము, తదితరులు పాల్గొని నివాళులు అర్పించి ఆయన యొక్క సేవలను కొనియాడినారుకొనియాడినారు.

## నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా చల్లగుళ్ళ




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

పార్టీ నిర్ణయాలను తూ,చా తప్పకుండా పాటిస్తూ,తన అభిమాన నాయకుడి ఆదేశాలను అక్షరం పొల్లు పోకుండా ఆచరణలో పెట్టే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,తుమ్మల ప్రియ శిష్యుడు,రాజకీయ మేదావి, ఎత్తులకు పైఎత్తులు వేసే పండితుడు చల్లగుళ్ళ నర్సింహరావు సత్తుపల్లి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గా నియమితులైనారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేసి ,నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ అందించటానికి కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన సత్తుపల్లి శాసన సభ్యులు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ,మంత్రులు తుమ్మల,బట్టీ,పొంగులేటిలకు హృదయపూర్వక దన్యవాదాలు తెలిపారు.

## అనారోగ్యంతో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి

**-ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన పోలీసులు**



**ఖమ్మం సూర్య ప్రతినిధి..**

ఖమ్మం ఆర్బన్ మండలం అగ్రహారం కాలనీలో నివాసం వుంటన్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ యం. జ్ఞానసుందర్ రావు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో శుక్రవారం రాత్రి మరణించారు. శనివారం మృతుని నివాసానికి చేరుకున్న తోటి సిబ్బంది, పోలీస్ అధికారులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.పోలీస్ అధికారులు ఆర్ ఐ కామరాజు,తోటి సిబ్బంది, పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర అర్గనైంజిగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు, మోహన్ రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. శాఖపరంగా అందవలసిన ప్రయోజనాలు త్వరితగతిన అందేలా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. శాఖపరంగా దహనసంస్కరణ ఖర్చులకు నిమిత్తం రూ..20000/- రూపాయలు ఆర్థిక సహాయన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

# వైరాలో స్వతంత్ర అభ్యర్థి జోగ్ రాం నాయక్ ఎన్నికల ప్రచారం





**వైరా సూర్యరూరల్ న్యూస్:॥**
మే 4 ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి హైకోర్టు న్యాయవాది ఐక్యరాజ్యసమితి సభ్యులు తేజావత్ జోగ్రాం నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గిరిజన సాంప్రదాయంతో తన ఎన్నికల కుండగుర్తయిన కుండలతో అభ్యర్థి జోగ్ రాంనాయక్ ప్రదర్శన చేపట్టి ప్రచారం నిర్వహించారు తనను ఎంపీ అభ్యర్థిగా గెలిపిస్తే ఖమ్మం జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా నని అన్నారు గిరిజన హక్కులను సాధించేందుకు పార్లమెంట్ లో పోరాటం చేస్తానని తెలిపారు హైకోర్టులో గత 25 సంవత్సరాలుగా న్యాయవాదిగా పని చేస్తూ ప్రజా సమస్యలు సేవా కార్యక్రమాలు నిర్వహించానని అన్నారు ఇటీవల కాలంలోనే ఐక్యరాజ్యసమితి సభ్యులుగా ఎన్నికయ్యామని తెలిపారు కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలు సంక్షేమ పథకాలు అందజేయడంలో విఫలమయ్యారని అన్నారు తనను ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సమితి స్టేట్ జనరల్ సెక్రటరీ బిస్కి నాయక్, బానోతు సునీల్, బానోత్ సేన , బానోత్ తేజా నాయక్ దాస్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కురిసిన వర్షంతో కాస్త ఉపశమనం

**– మండలంలో ఈదురు గాలులతో కూడిన వర్షం**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
ఒకసారిగా వర్షం కురిసి వాతావ రణం చల్లబ డటంతో పెనుబల్లి మండల ప్రజలు మండు తున్న ఎండలకి ఉపశమనం పొందారు. పెనుబల్లి మండలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గత పది రోజులుగా పెనుబల్లి మండలంలో భానుడు ఉగ్రరూపం దాల్చి నిప్పుల వర్షం కురిపించాడు. మండుతున్న ఎండలకు ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. 8 గంటల సమయంలో ఉండే అధిక ఉష్ణోగ్రతలో నమోదవుతూ సాయంత్రం 5 గంటల వరకు బయటకు రాని పరిస్థితి ఏర్పడింది. శనివారం సాయంత్రం ఒక్కసారిగా వాతావరణ మార్పుతో ఈదురు గాలితో కూడిన భారీ వర్షం కురవడంతో వాతావరణం చల్లబడింది. ఈదురు గాలులకు చెట్లు విరిగిపడి ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది. ఇన్ని రోజులుగా అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడిన ప్రజానీకం శనివారం సాయంత్రం కురిసిన వర్షానికి సేద తీరి ఉపశమనం పొందినట్లు అయింది.

# సర్టిఫికెట్లు పోయినవి ఎవరికైనా దొరికితే ఇవ్వగలరు

**తిరుమలాయపాలెం సూర్య న్యూస్ :-**
మండల పరిధిలోని బీరోలు గ్రామానికి చెందిన కొత్తపల్లి భరత్ రెడ్డి తండ్రి ఉపేందర్ రెడ్డి 22ు4ు2024 న ఉదయం సుమారు 9,:45 గంటల సమయంలో బీరోలు గ్రామం నుండి పిండిప్రోలు మీసేవ సెంటర్ కు ఆటోలో ప్రయాణిస్తుండగా ఆటో లో నా యొక్క పదవ తరగతి మార్కుల జాబితా ( మేమో ) ఇంటర్మీడియట్ మార్కుల జాబితా ( మెమో ) ఇంటర్మీడియట్ బదిలీ సర్టిఫికెట్ (టిసి ) సర్టిఫికెట్లు ఉన్న కవరు పోయినాయి ఎవరికైనా దొరికిన యెడల ఈ యొక్క 93924 72485 సెల్ నెంబర్ కు మాకు తెలియపరచి సర్టిఫికెట్లు ఇస్తే వారికి తగిన పారిషకం ఇవ్వగలమని బీరోలు గ్రామానికి చెందిన కొత్తపల్లి భరత్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# జి.పి.ఏ 10/10 సాధించిన త్రివేణి విద్యార్థులను అభినందించిన కలెక్టర్, డీఈవో

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**
2024 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ అభినందించారు. మే నాలుగో తేదీ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గౌతమ్ ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కలెక్టర్ గౌతం అభినందించారు అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి కూడా ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినందనలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కలెక్టర్ కు వివరించారు.నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 10 జిపిఏ సాధించిన వారు 13,9.8 ఆ పైన జిపిఎ సాధించిన వారు 25 మంది విద్యార్థులు 9.7 ఆ పైన 38,9.5అపైన 52,9.3 ఆ పైన 68, 9.2 ఆపైన 95, 9 పైన జిపిఏ




సాధించిన విద్యార్థులు 114, కాగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావంగల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర పరిశ్రమ కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ ఎంపిటిసి కాంగ్రెస్ గూటికి

**– ఎంపిటిసి ఆద్వర్యంలో మరో 50 కుటుంబాలు**

**– కండువా కప్పి స్వాగతించిన రాష్ట్ర నాయకుడు డా.మట్టా దయానంద్**

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిదిలోని పాకలగూడెం గ్రామంలో పలు కుటుంబాలు శుక్రవారం రాత్రి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. బి.ఆర్.ఎస్ పార్టీ ఎంపీటీసీ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో తీర్థం పుచ్చుకోవటమే కాకుండా, వివిధ పార్టీల నుండి 50 కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేలా చేశారు.పార్టీ మారిన వారికి రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పార్టీ కండువా కప్పి స్వాగతించారు. అనంతరం డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సత్తుపల్లి మండలంలోనే అత్యధిక మెజార్టీ పాకలగూడెం గ్రామం నుండి రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు పార్టీ కోసం కలిసి కట్టుగా పనిచెయ్యాలని,కష్టించి వారికి తప్పక గుర్తింపుంటుందన్నారు.ముందుగా రాష్ట్ర నాయకుడు దయానంద్ ను గ్రామస్థులు ,యువత శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు శివ వేణు,కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఇటుక బట్టీలకు చెరువుల మట్టి

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**





మండల కేంద్రంలో పొలాల్లోకి చేరాల్సిన చెరువు పూడిక మట్టి ఇటుక బట్టీలకు చేరుతోంది. పంట పొలాలకు సారాన్ని అందించేందుకు ఉపయోగపడే ఈ మట్టి అక్రమదారులకు జేబులు నింపుతోంది. ముదిగొండ కేంద్రంగా సాగుతున్న మట్టి మాఫియా చెరువులపై కన్నేసింది. రైతుల పొలాలకు చేరాల్సిన మట్టితో నిత్యం వ్యాపారం చేస్తూ కోట్లకు పడగలెత్తుతోంది. అధికారులు అండతో ఈ దందా కొనసాగుతోందని ఆరోపణలు ఉన్నాయి.దీంతో పూడిక మట్టి వ్యాపారం ఆరు ట్రాక్టర్లు మూడు బట్టీలు అన్నట్లు సాగుతోంది. నీటిపారుదల శాఖ అధికారులు చెరువుల నుంచి మట్టి లోతు కేవలం రెండు అడుగులు మాత్రమే తీయాలని ఉన్న వారికి ఇష్టం వచ్చినట్లుగా రెండు అడుగుల మించి తీయటం వలన భవిష్యత్తులో చెరువు ప్రమాదకర పరిస్థితికి చేరే ప్రమాదం ఉంది. కానీ అనుమతులు తెచ్చుకున్న వారు సుమారు 6నుండి10అడుగుల లోతు పైగానే జెసిబిల ద్వారా మట్టి తోలకాలు చేస్తున్నారు. దీంతో ఆ చెరువులు భవిష్యత్తులో ప్రమాదకరంగా మారనున్నాయని మండల ప్రజలు అంటున్నారు. అడ్డగోలుగా మట్టి తోలుతున్న ఎవరు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.

# సింగరేణిలో ముమ్మరంగా ఓట్ ప్రమ్ హెూమ్..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే4) సింగరేణి మండలంలో ఓట్ ప్రమ్ హెూమ్ ను అధికారులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. వృద్దులు, దివ్యాంగులకు ఎన్నికల సంఘం కల్పించిన హెూమ్ ఓటింగ్ పక్రియ కు కారేపల్లి మండలంలో 82 మంది కి అర్హులను అధికారులు గుర్తించారు. 85 ఏండ్ల వయస్సు పైబడిన వారు,అంగవైకల్యం 40 శాతం మించి నడవలేని స్థితిలో ఉన్న వారిని హెూం ఓటింగ్ కు అవకాశం కల్పించారు. కారేపల్లి మండలంలో హెూమ్ ఓటింగ్కు రెండు రూట్లలో ఏర్పాటు ఎంపీడీవో జీ.సురేందర్,తహసీల్దార్ ఎస్.సంపత్కుమార్ ఆధ్వర్యంలో హెూం ఓటింగ్ ను నిర్వహిస్తున్నారు. హెూం ఓటింగ్ వచ్చే రోజును ముందుగానే ఓటర్లకు తెల్పి వాటని అందుబాటులో ఉండే విధంగా ఎన్నికల బూత్ స్థాయి అధికారులు సిద్దం చేస్తున్నారు. పూర్తి పారదర్శకంగా గోప్యతతో హెూం ఓటింగ్ పక్రియ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఓ కే. ఉమామహేశ్వర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కమలం వికసించబోతుంది

## – నా బలం, బలగం మీరే,– ఒక్క అవకాశం ఇవ్వండి
## – మోడీ దూతగా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తా
## – జలగం వెంగళరావు స్ఫూర్తితో ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేస్తా
## – గోదావరి జలాలు,రైల్వే లైన్ సాధిస్తా.
## – ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు





**సూర్య బ్యూరో/సత్తుపల్లి మేజర్ న్యూస్:–**
ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మంలో కమలం వికసించబోతుందని జోష్యం చెప్పారు బిజెపి ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు. శనివారం పట్టణంలో నిర్వహించిన బిజెపి భారీ బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నా బలం , బలగం మీరేనని, ఖమ్మంలో కమలం వికసించ బోతుందంటూ సర్వేలన్నీ ఘంటాపదంగా చెబుతున్నాయని, ఈ విషయంపై రాష్ట్రం ,దేశంలో చర్చ నడుస్తుందన్నారు. ఖమ్మం ప్రజలు చైతన్యవంతులని, విప్లవం ఇక్కడే పుట్టిందని, స్థానికులనే ఎన్నుకుంటారన్నారు. ప్రజా సేవలో ఉన్న నాయకుడు, ప్రజలను మోసం చేయడని, మీరు వేసే ఓటు నరేంద్ర మోడీని బలపరుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు, రైతులను మోసం చేసిందని. రైతులు ,మహిళలను మోసం చేసిన ఏ ఒక్కరు చరిత్రలో బాగుపడలేదన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని,త్వరలోనే వారికి ప్రజలు గుణపాఠం చెప్పబోతున్నారన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి, తనను గెలిపిస్తే మీకు దూతగా



ఉంటూ, అండగా ఉంటానన్నారు. గత 10 ఎండ్లలో రాష్ట్రం ఐదు నుండి మూడవ ఆర్థిక సంవత్సరానికి పయనిస్తుందన్నారు. మోడీ కుటుంబాన్ని ప్రోత్సహించలేదని, కుటుంబ సభ్యులకు సీట్లు కావాలని, ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించడం లేదన్నారు. పార్టీలకు చర్మ గీతం పాడితే తప్ప ప్రజల జీవితాలు బాగుపడవన్నారు. దేశం సురక్షితంగా ఉందంటే అది మోడీ చలువేనని కితాభించారు. గత పాలకులు ఖమ్మం ,సత్తుపల్లి ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. తనకు అవకాశం ఇస్తే పారిశ్రామికంగా, ఆర్థికంగా, అభివృద్ధి పరంగా జిల్లాన్ని, నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తానన్నారు. పామాయిల్ బోర్డు ఏర్పాటుకు ప్రణాళికలు ఎందుకు చేయలేదని గత పాలకులను ప్రశ్నించారు. మనకు విజన్, ప్రణాళిక ఉందని వాటితోనే ముందుకు సాగుతామన్నారు. 6 గ్యారంటీల సంగతేంటో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలపాలని, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న నాయకులు ఎన్నికల కోడ్ చెప్పి పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. జలగం వెంగళరావు స్ఫూర్తితో సత్తుపల్లి అభివృద్ధికి గోదావరి జలాలు, రైల్వే లైన్ తీసుకొస్తానన్నారు. బ్యాలెట్ పేపర్లో నాలుగో నెంబర్ పై ఓటు వేసి గెలిపించాలని ,మరోసారి మోడీ సర్కార్ ప్రభంజనం సృష్టించబోతుందన్నారు. సభలో మాజీ మంత్రి విజయ రామారావు, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్తినేని ధర్మారావు, వీరపనేని పద్మ, జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, శ్రీకాంత్, తిరుపతి రెడ్డి, భాస్కర్ని వీరంరాజు, పాలకొల్లు శ్రీను, ఆచంట నాగ స్వామి, నాయుడు రాఘవరావు, కిరణ్, మిశ్రా,మట్టా ప్రసాద్, బాలకృష్ణారెడ్డి ,వందనపు సత్యనారాయణ, దొడ్డపనేని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్




**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రం కొరకు చేపడు తున్న ఏర్పాట్లను ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి శనివారం పరిశీలించారు. ఖమ్మం పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపుతో పాటు ఖమ్మం, పాలేరు సెగ్మెంట్లకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కూడా ఈ కళాశాల వద్దే చేపట్టనున్నారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ సెంటర్లను, ఆయా సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు గదులు, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద చేపట్టిన ఏర్పాట్ల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందు బాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. లెక్కింపు కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి, అభ్య ర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాళ్ల వద్ద సీ.సీ కెమెరాల ఏర్పాటు, త్రాగునీరు, విద్యుత్, కౌంటింగ్ టేబుల్స్, కౌంటర్లు, ఇతర సదుపాయాలకు సంబంధించి కొనసాగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. నూతనంగా నిర్మిస్తున్న మూడో అంతస్థు పనులను వేగవంతం చేసి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని అధికారులను ఆదే శించారు. తుది దశలో ఉండాలన్నారు.ఈ సందర్భ ంగా ఎస్ఇ ఆర్ అండ్ బి శ్యామ్ ప్రసాద్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, రూరల్ ఏఎస్పీ తిరుపతి రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.

# స్ట్రాంగ్ రూమ్‌లకు అదనపు ఈ.వి.ఎం.యంత్రాలు తరలింపు

## –జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్




**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు అదనపు ఈవీఎం యంత్రాలను తరలించినట్లు ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఈవిఎం గోదాం నుండి అసెంబ్లీ సెగ్మెంట్ ల వారీగా స్ట్రాంగ్ రూమ్ లకు ఈ.వి.ఎం. తరలింపు కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారి, శనివారం పరిశీలించారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్న నేపథ్యంలో 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతున్నాయని, పోలింగ్ నిర్వహణకు గతంలో కేటాయించిన ఈవిఎం యంత్రాలకు అదనంగా బ్యాలెట్ యూనిట్లను ర్యాండమైజేషన్ ద్వారా జిల్లాలోని 5 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించినట్లు తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 888 బ్యాలెట్ యూనిట్లు శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, పొన్నెకల్, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 725 బ్యాలెట్ యూనిట్లనూ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, పొన్నెకల్, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 670 బ్యాలెట్ యూనిట్లు మధిర పాలిటెక్నిక్ కళాశాల, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 630 బ్యాలెట్ యూనిట్లు వైరా సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కి కేటాయించిన 735 బ్యాలెట్ యూనిట్లు జ్యోతి నిలయం హైస్కూల్ లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, సంబంధిత అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అందర్నీ పలకరిస్తూ...

## –భర్తకు ఓటు అభ్యర్థిస్తూ..., –తాండ్ర వినీల రావు ప్రచారం






**ఖమ్మం సూర్య బ్యూరో..**
ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరావు విజయాన్ని కాంక్షిస్తూ వారి సతీమణి తాండ్ర వినీల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఖమ్మం 57 వ డివిజన్లో మోడీ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బీజేపీ కి ఓట్లు అర్థించారు. జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చాజిల్లా ఉపాధ్యక్షుడు రుద్రగాని మాధవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఖమ్మం అభివృద్ధి కోసం కమలం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజనోత్ భద్రం, డివిజన్ నాయకులు జ్యోతుల యుగేందర్ నాయుడు, కనుమర్ల పూడి ఉపేందర్, పద్మ , విజయ రెడ్డి, జ్వాలా నరసింహారావు , వేల్పుల సుధాకర్ , వీరు గౌడ్, సుబ్బారావు,పుల్లయ్య, మహేందర్ సింగ్, , విజయ్, సాయికుమార్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షం మామిడి రైతుల పాలిట శాపంగా మారాయి

- గాలి దుమారానికి పలుచోట్ల ఇల్లు ధ్వంసం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు..







చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– శనివారం సాయంత్రం ఒక్కసారిగా వచ్చిన ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం రైతులకు అనుకోని నష్టాన్ని మిగిల్చింది. మరి కొద్ది రోజుల్లో పంట చేతికొస్తుందనుకున్న క్రమంలో మామిడి తోటలో కాయలు రాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండలాల్లోని చంద్రుగొండ, తిప్పనపల్లి, అయ్యన్నపాలెం, దామరచర్ల, మద్దుకూరు, సీతాయిగూడెం, గ్రామాల్లో మామిడి తోటల్లో కాయలు కింద రాలిపోయాయి. పలు గ్రామాల్లోని తోటల్లో 30శాతం నుంచి 50 శాతం వరకు మామిడి కాయలు నేలరాలాయి. ఇప్పటికే తేనెమంచుతో పూసిన పూతకు వాడిపోయి అంతంత మాత్రంగా కాసిన మామిడి... ఇప్పుడు వర్షంతో కాసిన కాయలు కూడా రాలిపోవడంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వారం పది రోజుల్లో కాయలు కోసి.. మార్కెట్కు తరలించుకుందాం అనే సమయానికి అకాల గాలిదుమారం తమ ఆశలపై నీళ్లు చల్లిందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. వాస్తవానికి మామిడి కాయల తడిచినా, మచ్చలు వచ్చినా మార్కెట్లో వాటిని కొనుగోలు చేయడానికి వ్యాపారులు ఆసక్తి చూపారు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. అయ్యన్నపాలెం గ్రామంలోని నరుకుల్ల వాసు కు చెందిన మామిడి తోటలో సుమారు మూడు టన్నులకు పైగా మామిడి రాలిపోవడంతో రూ లక్ష యాభై వేల రూపాయలు పంట నష్టం వాటిల్లింది. అలాగే అకాల వర్షానికి దామరచర్ల గ్రామంలోని బండా వెంకటేశ్వర్లు, సగొండి వెంకటేశ్వర్లు, అయ్యన్నపాలెం ఎస్సీ కాలనీకి చెందిన పిడమర్తి వెంకటేశ్వర్లు, ఇంటి పై కప్పులు పూర్తిగా లేచిపోయాయి దీంతో మూడు లక్షలు ఆస్తి నష్టం వాటిల్లింది. అలాగే కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు బాధితులు వేడుకుంటున్నారు.

# రేవంత్ జన జాతర సభకు తరలి వెళ్లిన 21 వార్డు కార్యకర్తలు

- ఆర్ఆర్ఆర్ గెలుపు తథ్యం
- కౌన్సిలర్ మాదా సత్యవతి



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన జాతర సభకు స్థానిక 21వవార్డ్ కౌన్సిలర్ మాధవ సత్యవతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సత్యవతి మాట్లాడుతూ కొత్తగూడెంలో మున్సిపల్ వార్డుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఖమ్మం పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్న రామ సహాయం రఘురామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాదా శ్రీరాములు, పందిర్ల రాధాకృష్ణ, మోలుగూరి తిరుపతి. పగడాల నర్సింహా, బొల్లం శీను, పుట్టా దామోదర్, సోమా నర్సింహా తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలకోసం అనునిత్యం పోరాడే పార్టీ సిపిఐ(ఎం-ఎల్)

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):భూమి, భుక్తి, కూడు, గుడ్డకై పేద ప్రజల సమస్యలకోసం అనునిత్యం పోరాడే పార్టీ సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ పార్టీమాత్రమేనని అటువంటి పార్టీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణను ప్రజలు ఆదరించాలని ఆ పార్టీ సబ్ డివిజన్ నాయకులు భూక్య. హర్ష్య , నోముల. భానుచందర్ శనివారం కోరారు. టేకులపల్లి మండలం లో ప్రచార జీపు తో టేకులపల్లి వార సంత తో పాటు బద్దుతండ, కుంటల పంచాయతీ లలో ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని అన్నారు. బిజెపి గత పది సంవత్సరాల పాలనలో ప్రజలు సంపాదించిన డబ్బును జీఎస్టీ పన్నుల రూపంలో వచ్చిన సంపదను కొద్ది మంది పెట్టుబడుదారులకు కట్టబెడుతూ వేలకోట్ల రూపాయలు బ్యాంకుల్లో అప్పులు రద్దు చేశారని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నారని, రిజర్వేషన్లు రద్దు చేసి కింది స్థాయి ప్రజలకు ఉద్యోగ అవకాశాల్లేకుండా చెస్తున్నారని, పార్లమెంట్లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో బిజెపి ప్రభుత్వం ఉందని, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతు పార్లమెంట్లో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని, స్వాతంత్ర సమరయోధులకు మతం రంగు పుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు పెరిగిపోయాయని,రైతు,కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి దేశాన్ని సంక్షోభంలోకి నెట్టివేశారని కావున పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూక్య. నర్సింగ్, తోటకూరి. సతీష్, లక్ష్మణ్, భీక్య, నాగేశ్వరరావు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.




# సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో మోకాళ్ళ మురళీ కృష్ణ గెలుపుకై విస్తృత ప్రచారం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 13న జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి మోకాళ్ల మురళీకృష్ణ కుండ గుర్తు పై ఓటేసి గెలిపించాలని సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. శనివారం గుండాల మండలం శెట్టుపల్లి ఉపాధి హామీ కూలీలతో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బచ్చల సారన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని అన్నారు. బిజెపి గత పది సంవత్సరాల పాలనలో ప్రజలు సంపాదించిన డబ్బును జీఎస్టీ పన్నుల రూపంలో వచ్చిన సంపదను కొద్ది మంది పెట్టుబడుదారులకు కట్టబెడుతూ వేలకోట్ల రూపాయలు బ్యాంకుల్లో అప్పులు రద్దు చేశారని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నారని, రిజర్వేషన్లు రద్దు చేసి కింది స్థాయి ప్రజలకు ఉద్యోగ అవకాశాల్లేకుండా చెస్తున్నారని, పార్లమెంట్లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చే ఆలోచనలో బిజెపి ప్రభుత్వం ఉందని అన్నారు. మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతు పార్లమెంట్లో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని, స్వాతంత్ర సమరయోధులకు మతం రంగు పుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. దేశంలో నిరుద్యోగం, అధిక ధరలు పెరిగిపోయాయని, రైతు,కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి దేశాన్ని సంక్షోభంలోకి నెట్టివేశారని కావున పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు.భూమి, భుక్తి, కూడు, గుడ్డకై పేద ప్రజల సమస్యలకోసం అనునిత్యం పోరాడే పార్టీ సిపిఐ(ఎం–ఎల్) న్యూడెమోక్రసీ పార్టీమాత్రమేనని అటువంటి పార్టీ అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మల్లెల మల్లేష్, కల్తి మల్లన్న, ఇరప రాజేష్, జనగాం వాసు, లింగయ్య, యాదన్న పాల్గొన్నారు.

# పసలేని ఎన్నికల పండగ

**- జాడ లేని పోటీ పడుతున్న అభ్యర్థులు.**




పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–ఎన్నికలంటే ఓ పండగ లెక్క! దాదాపు ఇరవై రోజుల పాటు నిత్యం నాయకుల మాటల పోరు.. ర్యాలీలూ.. సమావేశాల హోరుతో రంజుగా సాగుతుంది. మొన్నటి శాసనసభా ఎన్నికల్లోనూ ఇదే ధూంధాం కనిపించింది.కానీ,ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఆ వాతావరణం ఎక్కడా కనిపించడం లేదు.ప్రచార హోరు కనిపించకపోగా..మైకులు కూడా అక్కడక్కడే మోగుతున్నాయి. ఇక ర్యాలీల జాడే లేదు. పట్టణాల్లో అంతో ఇంతో ఈ హుషారు కనిపిస్తున్నా..ఊళ్లో మాత్రం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చప్పుడే లేకుండా పోయింది.కొన్ని చోట్ల మాత్రం అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు ప్రధాన అనుచరులు మరీ రాలేదనకుండా గ్రామ స్థాయిలో ప్రచారం చేసి వస్తున్నారు

**-పసలేని ఎన్నికలు పండుగా**

గ్రామాల్లోనే కాదు..స్థానిక నేతల్లో కూడా పెద్దగా ఎన్నికల ఉత్సాహం కనిపించడం లేదు.ప్రధానంగా పోటీ పడుతున్న బిఆర్ఎస్,కాంగ్రెస్, బిజేపీ నాయకుల్లోనూ ఇదే స్తబ్ధత నెలకొంది.ఏ ఎన్నికలు వచ్చినా.. అభ్యర్థులు లేదా ప్రజాప్రతినిధులు మండలాలు, గ్రామాల వారీగా తమ నాయక గణానికి బాధ్యతలు అప్పగిస్తుంటారు.ప్రచార బాధ్యతలు వారే చూసుకోవాల్సి ఉంటుంది.వారిపై మరికొందరు సమన్వయం చేస్తుంటారు.కానీ ఎంపీ ఎన్నికలకు సంబంధించి గ్రామాల్లో ప్రచార బాధ్యతలను ఇప్పటికీ నాయకులకు అప్పగించలేదు.అభ్యర్థులకు వెన్నుదన్నుగా ఉండే అనుచరులతోపాటు ఆయా పార్టీల సర్పంచ్‌లు కూడా గ్రామాల్లో సందడి చేయడం లేదు.బయటకు వెళ్తే ఎక్కడ ఖర్చుల భారం మీద పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు.ఒకవేళ వెళ్లినా మైకుల హోరు..ర్యాలీలు నిర్వహించడం లేదు. సాదాసీదాగా వెళ్లి గ్రామస్తులతో సమావేశం మాత్రమే నిర్వహిస్తున్నారు.మొత్తం మీద ప్రచారం మా మా అనిపిస్తున్నారన్న మాట

**-అప్పుడే మస్తుగుండే**

ఎంపీ ఎన్నికలంటున్నారు.మరీ మందూ లేదు.. విందూ లేదా..అని చాలా మంది నాయకులకు మందుబాబుల నుంచి ప్రశ్నలు ఎదురవుతున్నాయి.

## 2029 -30 వరకు 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

**-రానున్న 5 ఏళ్లలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, లాభాల్లో వృద్ధి**
**-వివిధ రంగాల్లో విస్తరణ అంశాలపై ఇల్లందు క్లబ్ లో వర్క్ షాప్**

కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–సింగరేణి సంస్థ సి,ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల ప్రకారం సంస్థ 2029–30 ఆర్థిక సంవత్సరం లోపు వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 100 మిలియన్ టన్నుల దిశగా పయనించటానికి , 2024–25 ఆర్థిక సంవత్సరం లో బొగ్గు ఉత్పత్తి లో 10 శాతం వృద్ధి సాధించటానికి, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, లాభాల్లో వృద్ధి , వివిధ రంగాల్లో విస్తరణ అంశాలపై తీసుకొనవలసిన భవిష్యత్ ప్రణాళికపై చర్యలను తీసుకోవటానికి సిపిపి , హెచ్ఆర్‌డి డిపార్ట్మెంట్ల ఆధ్వర్యం లో కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు , ఇల్లందు ఏరియాల మరియు శాఖల జనరల్ మేనేజర్లు, గనుల మేనేజర్లు, ప్రాజెక్ట్ మేనేజర్లు , డిపార్ట్మెంట్ల అధిపతులతో కొత్తగూడెం ఇల్లందు క్లబ్ లో జిఎం ( సిపిపి) జక్కం రమేష్ అధ్యక్షతన ఒక్క రోజు వర్క్ షాప్ కార్యక్రమాన్నిశనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సింగరేణి డైరక్టర్ పర్సనల్ , ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్, డైరక్టర్ (పి,పి) జి.వేంకటేశ్వర రెడ్డి, డైరక్టర్ (ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు లు హాజరై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా సింగరేణి డైరక్టర్ పర్సనల్ , ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ విద్యుత్ ,బొగ్గు వినియోగ అవసరాల దృష్ట్యా సింగరేణి సంస్థ భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయటం చాలా అవసరం అని, ఆ దిశగా వివిధ విభాగాలలో రక్షణ సూత్రాలు పాటిస్తూ, ఉత్పత్తి ఉత్పాదక పెంచుకోవటానికి సి,ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఆరు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయటం జరిగినదన్నారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి లోనే కాకుండా థర్మల్, సౌర, జియో థర్మల్ ఉత్పత్తి లో కూడా అభివృద్ధి సాధించాలని అన్నారు.




డైరక్టర్ (పి,పి) జి.వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ 100 మిలియన్ టన్నుల లక్ష్య సాధన కొరకు ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పించాలని, ప్రస్తుత పోటీ ప్రపంచం లో ప్రైవేట్ సెక్టార్ కంపనీలతో పోల్చుకుంటే ఉత్పత్తి వ్యయం తగ్గించుకొని వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలని కోరారు. ముఖ్యముగా భూ గర్భ గనులలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని కోరారు. డైరక్టర్ (ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ దేశ విధ్యుత్ అవసరాలలో సింగరేణి సంస్థ తన వంతు భాగస్వామి గా ఉండటం మనకెంతో గర్వ కారణం అని, దేశ బొగ్గు అవసరాలు గణనీయముగా పెరుగుతున్న దృష్ట్యా సింగరేణి సంస్థ తన వంతు భాద్యతగా బొగ్గు ఉత్పత్తి పెంచుకోవటానికి తగు ప్రణాళికలతో ఉత్పత్తి ఉత్పాదక పెంచుకోవాలని దానికోసం ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు చాలా ముఖ్యం అని అన్నారు. అనంతరం కమిటీ సభ్యులు,వివిధ విభాగాల అధిపతులు 100 మిలియన్ టన్నుల భవిష్యత్ బొగ్గు లక్ష్య ప్రణాళిక , ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో 10 శాతం వృద్ధి సాధించటానికి తీసుకొనవలసిన చర్యలైన బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించి, ఉద్యోగుల హాజరు శాతం పెంచటం, నూతన బొగ్గు బావుల ప్రారంభం, ఓబి ఉత్పత్తి పెంచటం, బొగ్గు రవాణా, యంత్రాల పని సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో వినియోగించటం, వినియోగ దారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయటం, రక్షణ సూత్రాలు పాటిస్తూ ప్రమాధాలు లేని సింగరేణి సంస్థగా చేయటం వంటి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అదే విధముగా కొత్తగూడెం రీజియన్ లోని మణుగూరు, ఇల్లందు, కొత్తగూడెం, కార్పొరేట్ నుండి శిక్షణా కార్యక్రమానికి హాజరైన అధికారులు ఇచ్చిన సలహాలను కూడా పరిగణలోకి తీసుకుని 100 మిలియన్ టన్నుల భవిష్యత్ బొగ్గు లక్ష్య ప్రణాళిక కు ప్రతీ ఒక్కరూ సమిష్టి కృషి చేయాలని కోరారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి జిఎం(సిపిపి) జక్కం రమేష్, మణుగూరు జిఎం దుర్గం రాంచందర్, కొత్తగూడెం ఏరియా జిఎం షాలెమ్ రాజు, ఇల్లందు ఏరియా జిఎం జాన్ ఆనంద్, కార్పొరేట్ జిఎం లు ఏ.రవి కుమార్,హబీబ్ హుస్సైన్, కే.గురవయ్య, జేవిఎల్ గణపతి, టి.సురేష్ బాబు, ఎం.సుబ్బా రావు, నారాయణ రావు, సుభాని, టి.సూర్యనారాయణ, సిహెచ్.నవీన్ కుమార్, ఎన్.దామోదర రావు,



బి.వెంకయ్య, వై.రఘురామి రెడ్డి, ఎం.సుబ్బా రావు, జి.మోహన్ రెడ్డి, డివిఎస్ఎన్ రాజు, పిసి బస్వి రెడ్డి, జానకి రామ్, సుశాంత్ సహా, బిజిఎస్ఎస్ఎన్ మాచారయ్య, రామకుమార్ రావు, బి.హనుమంత రావు, బిఆర్.ధీక్షితులు, పి.సామ్యూల్ సుధాకర్, కవితా నాయుడు, వీసం కృష్ణయ్య, సిఎంఓ పి.సుజాత, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ లక్ష్మి పతి గౌడ్, ఇతర జిఎం లు, ఏజితఎం లు డిజిఎం లు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు, గని మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు, సిపిపి, హెచ్ఆర్‌డి డిపార్ట్మెంట్ల సిబ్బంధి పాల్గొన్నారు.





## పిడుగుపాటుతో తృటిలో తప్పిన ప్రమాదం.

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని జగ్గాయిగూడెం లో శనివారం కురిసిన ఆకస్మిక వానతో పాటు ఆ గ్రామానికి చెందిన మొల్కం రామకృష్ణ ఇంటి పరిసరాలలో రెండు పిడుగులు పడ్డాయి. అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు. దీంతో ఇంటి పై స్లాబ్ కొంతమేర బీటలు వారింది. మెట్ల వద్ద పగుళ్లు ఏర్పడ్డాయి. మండల వ్యాప్తంగా గాలివాన బీభత్సం అకాల వర్షానికి అన్నదాతలు అవస్థలు పడ్డారు. మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.

## మండల పరిధిలో గాలి వాన బీభత్సం..

**– రెండిళ్ళు ధ్వంసం**



ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలో శనివారం కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల చెట్లు విరిగి పడ్డాయి. మండల పరిధిలోని సుద్దరేవు గ్రామానికి చెందిన ముక్తి సత్యనారాయణ అలాగే మర్కోడు కు చెందిన పెద్ద సత్తయ్య రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. మండల వ్యాప్తంగా కొన్ని గంటల పాటు విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. మర్కోడు గ్రామంలోని ఎస్ సి కాలనీలో సీసి రోడ్ పై భారీగా వరద నీటి ప్రవాహంతో బొడ్రాయి సెంటర్ నుండి ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి పూర్తిగా నీట మునిగి ఇళ్ళ లోకి వరద నీరు చేరి ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. గతంలో సిసి రోడ్డు నిర్మించారు కానీ ఎత్తు పెళ్ళాంతో ఉండటంతో వరద ప్రవాహంతో సిసి రోడ్డుపై భారీగా వరద నీరు నిలుస్తుంది. దీంతో ఆ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కురిసిన అరగంట వర్షానికి ఎగువ భాగం నుండి వచ్చే వరద ప్రవాహానికి ఇళ్లల్లోకి భారీ వరదరావడంతో ఆ రహదారి వెంట తిరిగేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా స్పందించి డ్రైనేజ్ కాలువ నిర్మించాలని కోరుతున్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– కవులు,రచయితలు,ప్రజాస్వామిక వాదులపై మతోన్మాదుల మూక దాడులను నిరసిస్తూ మే 5 న సాయంత్రం 5 గంటలకు ఇల్లందు పట్టణం పెన్షనర్స్ భవన్ లో పిడిఎస్యు ఆధ్వర్యంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం ను బుద్దిజీవులు, మేధావులు కవులు, రచయితలు కళాకారులు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థి, యువజన,కుల సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు యనగంటి వంశీవర్ధన్, బానోత్ నరేందర్ లు శనివారం ఒక ప్రకటనలో కోరారు.ఏప్రిల్ 28వ తేదీన కాకతీయ యూనివర్సిటీలో సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహ ఆధ్వర్యంలో కవులు, రచయితలు రాష్ట్ర సదస్సు నిర్వహించుకుంటుండగా మత ఉన్మాదులు రెచ్చిపోయి సభా ప్రాంగణంలోకి చొరబడి దాడికి పూనుకున్నారని తెలిపారు. మహిళా రచయితలను సైతం అనుచిత వ్యాఖ్యానాలతో అవమాన పరుస్తూ దాడి చేయడం దుర్మార్గపు చర్య అని ఇది పూర్తిగా బావ ప్రకటన స్వేచ్ఛపై, ప్రజాస్వామ్య హక్కులపై జరిగిన దాడిగా పి డి యస్ యూ భావిస్తుందని బావా జాలంపై స్వేచ్ఛాయిత చర్చలు చేయకుండా దాడులకు పూనుకోవడం సమంజసం కాదన్నారు. దేశంలో కలిసిమెలిసి జీవించే లౌకిక ప్రజాస్వామ్య వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ సంస్థలు వ్యవహరిస్తున్నాయి అని అన్నారు. మతోన్మాదులు చేసే మూక దాడులను నిరసిస్తూ దేశంలో ఉన్న ప్రగతి శీల శక్తులు ఏకమై పోరాటాల కు సిద్ధం కావాలని అన్నారు.పి డి యస్ యూ ఇల్లందు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మే 5వ తేదీన ఇల్లందు గోవింద్ సెంటర్లో గల పెన్షనర్స్ భవన్ లో సాయంత్రం 5 గంటలకు లకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. కావున మేధావులు,బుద్ధి జీవులు, ప్రజాస్వామికవాదులు, కవులు, రచయితలు, కళాకారులు,విద్యార్థి, యువజన సంఘాలు,కుల సంఘాల నాయకులు హాజరు కాగలరని విజ్ఞప్తి చేశారు.

### సీఎం రేవంత్ రెడ్డిని సన్మానించిన నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్ సూర్య (మేజర్ న్యూస్) – ఖమ్మం ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి గెలుపును కాంక్షిస్తూ కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో ఏర్పాటుచేసిన జనజాతర సభకు ముఖ్య అతిధిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ని టీపీసీసీ సభ్యులు,ఖమ్మం లోకసభ ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీ కోఆర్డినేటర్ నాగా సీతారాములు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.